క్లుప్తంగా

శ్రీగిరికి వెండి ఆభరణాల వితరణ



స్వామివారికి వెండి వస్తువులు సమర్పిస్తున్న దాతలు

ఒంగోలు మెట్రో: ఈనెల 21 నుంచి ఒంగోలు కొండమీద శ్రీగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలోని విష్వక్సేన స్వామికి గరుడాళ్వార్ కు దాతలు గురువారం వెండి ఆభరణాలను సమర్పించారు. వెండి ఆభరణాలను సమర్పించిన మాచిరాజు రామకృష్ణ, హరికృష్ణ, అరుణ్ ప్రకాష్, కేఏఎస్వీ ప్రసాద్, వినోద్ రమేష్ అర్జా , శ్రీ నీరజ్, ఆలూరు శ్రీ విభవ్‌ను అభినందించారు. ఆలూరు జైశంకర్, ఆలూరు ఝాన్సీ రాణి, ఆలూరు జ్వాలా రామారావు, సీవీ రామకృష్ణారావు, వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

కళాశాలల దోపిడీపై చర్యలు తీసుకోండి



ఆందోళన చేస్తున్న ఆర్ఎస్‌యూ నాయకులు

ఒంగోలు సెంట్రల్: విద్యార్థులను సెలవులకు నివాసాలకు పంపు సమయంలో యాజమాన్యాలు.. నగదు వసూలు చేయడాన్ని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఖండించారు. విద్యార్థుల నుంచి రూ. 200 వసూలు చేస్తూ కళాశాల పునః ప్రారంభానికి తిరిగి రానట్లయితే ఆ నగదును తిరిగి ఇవ్వకుండా విద్యార్థులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.

యానాదుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఒంగోలు టౌన్: రాష్ట్రంలో పది లక్షల జనాభా కలిగిన యానాదులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యానాదులకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ ఈనెల 29న ఒంగోలులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా అన్ని కులాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి యానాదులకు కూడా గుర్తింపు ఇవ్వాలని, యానాదులు అధికంగా ఉన్న 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వారికే సీట్లు కేటాయించాలని కోరారు. నెల్లూరు ఐటీడీఏ పరిధిలోని ప్రకాశం జిల్లాలో ఐటీడీఏ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండేటి వెంకట సుబ్బయ్య, రావూరి ప్రభావతి, చిన్న బ్రహ్మయ్య, మల్లవరపు సీత, మురళి, కొమరగిరి మాల్యాద్రి, దుర్గా ప్రసాద్, మలికి చెంచయ్య పాల్గొన్నారు.

అమృత్ కలశ యాత్ర

ఒంగోలు సెంట్రల్: మేరీమాటి.. మేరా దేశ్ అమృత్ కలశ యాత్రను శ్రీసరస్వతి (ఎస్ఎస్ఎన్ డిగ్రీ) కళాశాల విద్యార్థులు గురువారం నిర్వహించారు. అమరవీరుల త్యాగాలను వివరించారు. సేకరించిన మట్టిని ఎన్ఎస్ఎస్ ద్వారా అందిస్తామని చెప్పారు. కళాశాల చైర్మన్ ఏవీ రమణారెడ్డి, డైరెక్టర్లు గణేష్ రెడ్డి, గంగా శంకర్ రెడ్డి, ఒంగోలు ఎంపీడీఓ కార్యాలయ ఏఓ కె. శ్రీనివాస రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సీఈఓ వెంకట సురేష్, జిల్లా యువజన అధికారి కమల షా, ఎంటీఎస్ అధికారి నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రాజేంద్రబాబు, జోసఫ్, నిరోషా, సౌమ్య పాల్గొన్నారు.

నైపుణ్యాలపై శిక్షణ

ఒంగోలు సెంట్రల్: శిక్షణలో నేర్చుకున్న విషయాలను సాధన చేయాలని రైజ్ కళాశాల చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నార్ అన్నారు. డాక్టర్ ఎస్వీ నరేష్.. క్లౌడ్ కంప్యూటింగ్‌తో పాటు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, డైరెక్టర్ ఏవీ భాస్కర్‌రావు పాల్గొన్నారు.

పనుల్లో పారదర్శకత కోసమే సామాజిక తనిఖీ

పొదిలి రూరల్: ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకత కోసమే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ కె.శీనారెడ్డి పేర్కొన్నారు. గురువారం పొదిలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజా వేదికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్వామా పీడీ మాట్లాడుతూ.. పొదిలి మండలంలోని 17 సచివాలయాల పరిధిలో 2022-2023 ఆర్థిక సంవత్సరంలో చేసిన 863 పనులకు రూ.7,67,23,690 ఖర్చు చేశారని, వీటిపై సోషల్ ఆడిట్ బృందాలు సామాజిక తనిఖీ నిర్వహించాయన్నారు. చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంల్లో చేసిన పూడికతీత పనుల్లో కొలతలు వ్యత్యాసం ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డ్వామా విజిలెన్స్ ఆఫీసర్ ఝాన్సీరాణి, ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, అంబుడ్స్‌మెన్ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ మన్మథరావు, ఏపీఓలు వెంకటరావు, బుల్లెన్నరావు, డీఆర్పీలు, ఈసీ, టీఏలు, సీఓలు, ఎఫ్ఏలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

మద్దిపాడు: ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. వెల్లంపల్లిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రసంగించారు. ప్రజల సంక్షేమం కోసం నిత్యం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే అని కొనియాడారు. విద్య, వైద్యం వ్యవసాయం మాత్రమే సమాజానికి దోహదపతాయని నమ్మి ఆయన పాటు పడుతున్నారన్నారు. విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ఆంగ్లమాధ్యమంలో విద్యార్థులకు బోధిస్తున్నారని చెప్పారు. మన విద్యార్థులు ఇతర దేశాల్లో సమ్మిట్‌లలో పాల్గొనే విధంగా తయారు చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి పెద్ద పీట వేసి ఆర్‌బీకేల ద్వారా విత్తనం సరఫరా నుంచి ఉత్పత్తి కొనుగోలు వరకూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తద్వారా రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు. వైద్యం విషయంలో తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 108, ఆరోగ్యశ్రీ పథకాలను ఏర్పాటు చేస్తే మన ముఖ్యమంత్రి ఆ పథకాలను కొనసాగిస్తూనే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ప్రవేశ పెట్టారని అభినందనలు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం ద్వారా స్పెషలిస్టు డాక్టర్‌లతో గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం వలన భారీ సంఖ్యలో రోగులు క్యాంప్‌లకు హాజరౌతున్నారన్నారు. మద్దిపాడు పీహెచ్‌పీ పరిధిలో పని చేస్తున్న ఆప్తాల్మిక్ ఆఫీసర్ జయరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. శంకర నేత్రాలయంలో కంటి ఆపరేషన్లు చేయిస్తూ అవ్వాతాతలకు అండగా నిలస్తున్నారని అభినందించారు. ముందుగా ఆయనను గ్రామనాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. మండల కన్వీనర్ మండవ అప్పారావు, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి సీనియర్ నాయకులు గుడ్డపాతల రవి మోరబోయిన సంజీవరావు, రాయపాటి రమేష్, బత్తుల శ్రీనివాసరావు, మజీద్ సన్నపురెడ్డి రమణమ్మ, జయమ్మ, మస్తానమ్మ సింగయ్య, బొమ్మల రామాంజనేయులు గ్రామ నాయకులు నలమలపు సుబ్బారెడ్డి పిచ్చిరాజు, కృష్ణారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ రజని, ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్‌లు ఆనందమోహన్, శిరీష శ్రావణ్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలకు మందులు అందజేస్తున్న మేయర్ గంగాడ సుజాత

అందరికీ ఉన్నత వైద్యం

మద్దిపాడు: పైసా ఖర్చు లేకుండా వైద్యం అందరికీ అందుబాటులోకి తేవాలన్న తలంపుతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని రాష్ట్ర ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ యాదాల అశోక్ బాబు అన్నారు. వెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌లో పలువురు రోగులను పరామర్శించారు. వారికి ఎటువంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు, ఎటువంటి మందులు ఇస్తున్నారు అన్న విషయాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఆరోగ్యం గురించి గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని చెప్పారు. కానీ నేడు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చారని చెప్పారు. అవసరమైన రోగులకు ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం కూడా అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఇంత శ్రద్ధ తీసుకుంటున్న ముఖ్యమంత్రిని గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజారోగ్యంపై బాధ్యత తీసుకుని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారని చెప్పారు. అవ్వాతాతలకు కంటి పరీక్షలు నిర్వహిస్తూ వారి కళ్లలో వెలుగులు నింపుతున్నారని ఇలా ప్రతి ఒక్కరికీ ఏదో విధంగా ఆరోగ్య సమస్యలు తీరుస్తున్నారని వారి ఆశీస్సులు ముఖ్యమంత్రికి మెండుగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం స్పెషలిస్టు డాక్టర్‌లతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అవసరమైన రోగులను ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేయాలని సూచించారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ రజని, వైద్యశాఖ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ప్రజలంతా ఆరోగ్యంగా ఉండటమే లక్ష్యం

ఒంగోలు సబర్బన్: ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. స్థానిక ముంగమూరు రోడ్డు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం క్యాంపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాయర్‌పేటలోని వార్డు సచివాలయంలో జరిగిన క్యాంపులో మేయర్ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. 35వ డివిజన్ పరిధిలోని ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారి ఆరోగ్యాన్ని కాపాడటానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సరికొత్తగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఖర్చు లేకుండా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చేర్పించి పేదల ఆరోగ్యాన్ని బాగు చేసిన గొప్ప మానతావాది అని ఆ మహానేత సేవలను గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెయ్యి దాటిన ఎలాంటి వైద్య సేవలకైనా ఆరోగ్య శ్రీలో అవకాశం కల్పించి పేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని పేర్కొన్నారు. ఒక పక్క ఆరోగ్య శ్రీ పథకాన్ని సమర్థవంతంగా నడిపిస్తూనే మరోపక్క ప్రతి వార్డు, గ్రామ సచివాలయం పరిధిలో ఇప్పటికే ప్రతి ఇంటింటికీ ఏఎన్ఎంలను, ఆశ వర్కర్లను, వలంటీర్లను పంపి వైద్య పరీక్షలు చేయించారన్నారు. ఆ తరువాత ఆయా యూపీహెచ్‌సీల పరిధిలో సచివాలయాల ఆధారంగా క్యాంపులు నిర్వహించి వైద్య పరీక్షల కేంద్రాలు నిర్వహించి మరీ ఉచితంగా మందులు ఇస్తున్నారన్నారు. అదేవిధంగా ఏమైనా పెద్ద వ్యాధులు ఉంటే ఆరోగ్య శ్రీ రెఫరల్ వైద్యశాలలకు పంపిస్తామని వివరించారు. ఒంగోలు నగర కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపునకు సంబంధించిన అవకాశాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అనునిత్యం పేదల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సరికొత్త పథకాలు ప్రవేశపెట్టి వారి ఆరోగ్యాన్ని చూస్తోందన్నారు. దేశంలోనే ఇలాంటి ఆరోగ్య పథకాలు ఏ ఒక్క ముఖ్యమంత్రి ప్రవేశపెట్టలేదన్నారు. ఇటీవల జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టి దాదాపు 9 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్ ముందుకు పోతున్నారని కొనియాడారు. ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు క్యాంపులో పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించారు. 35వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర్ శాండిల్యతో పాటు ఒంగోలు నగర పాలకసంస్థ వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. గురువారం కూనంనేనివారిపాలెంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మందులను, వృద్ధులకు కళ్ళజోళ్ళను అందించారు. సచివాయల కన్వీనర్‌లు యర్రగుంట్ల వసంతరావు, యర్రగుంట్ల మోహన్, ఏలూరి సుబ్బారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: గ్రామ స్థాయిలో ఆరోగ్యం కోసం శిబిరాలు ఉపయోగ పడతాయని జెడ్పీటీసీ యాదల రత్నభారతి అన్నారు. గురువారం ఉప్పుగుండూరు-2 సచివాలయ పరిధిలో నిర్వహించిన బిరాన్ని జెడ్పీటీసీ రత్నభారతి పరిశీలించారు. రోగులకు మందులు అందజేశారు. సర్పంచ్ దేవరకొండ జయమ్మ, మాదాసు రాంబాబు, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, మాదాసు నాగేశ్వరరావు ఎంపీడీవో జయమణి, తహసీల్దార్ సుజన్ కుమార్ ఉన్నారు.



వెల్లంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, నాయకులు



కూనంనేనివారిపాలెంలో వృద్ధులకు కళ్ళజోళ్ళను అందిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, కన్వీనర్



ఉప్పుగుండూరులో చిన్నారిని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ రత్నభారతి

పేస్‌లో పీసీబీ డిజైన్స్‌పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వెంకట సుమంత్

ఒంగోలు సెంట్రల్: విద్యార్థులకు సర్క్యూట్స్ బేసిక్స్‌పై అవగాహన చాలా ముఖ్యమని నెల్లూరుకు చెందిన ఎస్‌వీ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట సుమంత్ అన్నారు. పేస్ కళాశాలలో ట్రిపుల్ ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట సుమంత్ మాట్లాడుతూ సర్క్యూట్ బేసిక్స్ వివరించి పీసీబీ డిజైనింగ్ ప్రాముఖ్యత వివరించారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని కోరారు. జీవీకే మూర్తి, ఈఈఈ విభాగపు అధిపతి నాగరాజు, కోఆర్డినేటర్ సాజన్ కుమార్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు నాక్ ఏ ప్లస్ గ్రేడ్



డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కల్యాణి

ఒంగోలు సెంట్రల్: డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కళ్యాణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 29, 30 తేదీల్లో నాక్ బృందం కళాశాలను సందర్శించిందని చెప్పారు. అనంతరం ప్రకటించిన ఫలితాల్లో కళాశాలకు సీజీపీఏ స్కోర్ 3.35 పాయింట్లతో ఏ ప్లస్ గ్రేడ్ సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 165 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏ ప్లస్ గ్రేడ్ సాధించి.. రాష్ట్రంలోనే అధ్యధిక స్కోర్‌తో మొదటి స్థానంలో, మూడో జోన్‌లో రెండు, ప్రకాశం జిల్లాలో మొట్టమెదటి కళాశాలగా నిలిచిందని చెప్పారు. అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ పరేడ్ రిహార్సల్స్

ఒంగోలు సబర్బన్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం పరేడ్ రిహార్సల్స్ నిర్వహించారు. ఎస్పీ మలికా గర్గ్ ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ నెల 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు పోలీస్ కవాతుతో పాటు గ్రౌండ్‌లో చేస్తున్న ఏర్పాట్లను కూడా ఎస్పీ పరిశీలించారు. అమరవీరులకు నివాళులర్పించారు. ఏఎస్పీ(క్రైం) ఎస్.వి.శ్రీధర్ రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఎస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు శ్రీహరి రెడ్డి, హరిబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.



పరేడ్ రిహార్సల్స్‌లో ఎస్పీ మలికా గర్గ్

మండల అభివృద్ధికి సహకరించండి

యర్రగొండపాలెం: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మండలంలో నీటి సమస్య తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ఆయా ప్రాంతాల్లో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఎంపీడీఓ వై.వి.నాగేశ్వరప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు, కో ఆప్షన్ సభ్యుడు ఎస్.విజయకుమార్, డీటీ విజయభాస్కర్, ఎంఈవోలు.ఆంజనేయులు, మల్లూనాయక్, హెచ్‌వో పి.ఆదిరెడ్డి, ఏవో శేషిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ అంజిరెడ్డి, ఏపీవోలు నాగేశ్వరరావు, శైలజ, వైద్యాధికారులు షేక్ నాయబ్‌రసూల్, మంత్రూనాయక్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మజ, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

25న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

రాచర్ల: మండలంలోని అకవీడులో నూతన షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని ఈ నెల 25న రాష్ట్రస్థాయి సీనియర్ ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు మందిర కమిటీ సభ్యులు తెలిపారు. ఆసక్తి ఉన్న ఎడ్ల యజమానులు మంగళవారం సాయంత్రం 7 గంటల లోగా ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.60 వేలు, రెండో బహుమతి రూ.40 వేలు, మూడో బహుమతి రూ.30 వేలు, నాల్గవ బహుమతి రూ.20 వేలు అందజేస్తామన్నారు. 95151 79210, 9959640681 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బత్తుల

చీమకుర్తి: బీజేపీ ఎస్సీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బత్తుల ఆనంద్‌కుమార్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఇప్పటి వరకు బీజేపీ పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్‌గా పనిచేసిన ఆనంద్‌కుమార్ సేవలను గుర్తించి స్టేట్ ప్రెసిడెంట్ డి.పురంధేశ్వరి, ఎస్సీ మోర్చా స్టేట్ అధ్యక్షులు దేవానంద్ తనను నియమించటం పట్ల ఆనంద్‌కుమార్ సంతోషం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ మోర్చాఅధ్యక్షుడిగా లక్ష్మణ్

ఒంగోలు సెంట్రల్: భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పెరికే లక్ష్మణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. విష్ణు ప్రియ కన్వెన్షన్ హాలులో సమావేశం నిర్వహించారు. ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణ్‌కు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పీవీ క్రిష్టా రెడ్డి, యోగయ్య యాదవ్ పాల్గొన్నారు.

నేడు ఎంపీ మాగుంట పర్యటన

ఒంగోలు సెంట్రల్: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి శుక్రవారం ఒంగోలులోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని మాగుంట కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బా రెడ్డి తెలిపారు. అలాగే పలు ఆలయాల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.

సమగ్ర కులగణన నిర్ణయంపై హర్షం

ఒంగోలు: సమగ్ర కులగణన నిర్ణయాన్ని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని, ఇందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఒగ్గులకుంటలోని రజకాభివృద్ధి సంస్థ ఆవరణలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వాతంత్ర్యం రాక పూర్వం 1931లో కులగణన జరిగిందన్నారు. అందులో ఎస్సీ,, ఎస్టీలు తప్ప బీసీ కుల గణన లేదన్నారు.15 నుంచి కుల గణన చేపట్టనున్నట్లు బీసీ సంక్షేమ శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస గోపాలకృష్ణ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సమావేశంలో రజక సంఘ నాయకులు మార్బూరి వెంకటేశ్వర్లు, స్వర్ణ మల్లిఖార్జున, పాదర్తి వెంకటేశ్వర్లు, చివుకుల అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండిత పరిషత్ కార్యవర్గ సమావేశం నిర్వహణ

ఒంగోలు సెంట్రల్: జిల్లా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ కార్యవర్గ సమావేశం గురువారం కోర్టు సెంటర్‌లో నిర్వహించారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రవిచంద్ర కుమార్, రాష్ట్ర మహిళా కార్యదర్శి మున్నంగి రాహేలు ముఖ్య అతిథులుగా చర్చించారు. పండిత పరిషత్ భవనాన్ని పూర్తి చేయాలని, అప్ గ్రెడేషన్ పొందిన పండితులకు మేళా నిర్వహించాలని సర్వీస్ రెగ్యులర్ చేయుటకు కృషి చేయాలని కోరారు. స్టెప్ అప్ చేయించుకొనేందుకు ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు తగిన కృషి చేయాల్సిన విధానాన్ని వివరించారు. సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మల వెంకటేశ్వర్లు, చుండూరి రఘుబాబు, జిల్లా మహిళా కార్యదర్శి నాగలక్ష్మి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.









పెదకొత్తపల్లిలో సంతాన లక్ష్మి అవతారంలో అమ్మవారు

కరవది రామలింగేశ్వర ఆలయం

గాయత్రి అమ్మవారిగా కరవది రామలింగేశ్వర

చీమకుర్తి హరిహరక్షేత్రంలో కామాక్షి దేవి రూపంలో..

సంతాన లక్ష్మిగా అమ్మవారు

మద్దిపాడు: దేవీ నవరాత్రుల్లో భాగంగా గురువారం ఐదో రోజు మండలంలోని పెద కొత్తపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి ఆలయంలో అమ్మవారు గురువారం సంతాన లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు ఆగమ ప్రవర విద్వాన్ దివి వెంకట శేషాచార్యులు అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించారు.

ఒంగోలు రూరల్: గ్రామాల్లో దసరా నవరాత్రులు ఆయా దేవాలయాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక గంగాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం పూజలు నిర్వహించారు. పూజారి తీర్థప్రసాదాలు అందజేశారు.

చీమకుర్తి: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం చీమకుర్తిలోని హరిహర క్షేత్రంలో అమ్మవారు శ్రీకామాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలుతో అభిషేకాలను నిర్వహించి నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.